ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
3★★
గురువారం 20 జూన్ 2024

టెండర్లు పిలిచారు... పనులు మరిచారు 6లో..
ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు 6లో..

అన్ని వర్గాల సహకారంతో

జిల్లా సమగ్రాభివృద్ధి

● జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్

జగిత్యాల, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల సహకారాలతో జిల్లా సమగ్రాభివృద్ధికి అవసరమైన సేవలను అందించామని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్ అన్నారు. బుధవారం పట్టణంలోని మిని పద్మనాయ క కల్యాణ మండపంలో జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుల పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా అనంత రం జిల్లా స్థాయి అధికారులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలకు జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం కా ర్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడారు. జిల్లాలో అయిదేళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల సహకారా లతో అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించామని, ప్రభుత్వం అ మలు చేస్తున్న సంక్షేమ పథకాలను విజయవంతం చేయగలిగామన్నారు. గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో అప్పటి సీఎం కేసీఆర్, అప్పటి మం త్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో జగి త్యాల జిల్లా సర్వతోముఖాభివృద్ధి సాధించామన్నారు. నలభై సంవత్సరా ల్లో జరగని అభివృద్ధిని అయిదేళ్లలో చేసి చూపించామన్నారు. ఇటీవల జరి గిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యా రెంటీలను అమలు చేయడం విఫలమైందన్నారు. నిరుపేదల వద్ద నుంచి కరెంటు బిల్లులు వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయన్నారు. ప్రస్తు తం జగిత్యాల మెడికల్ కళాశాల, మాతా శిశు కేంద్రంలో సానిటేషన్ ని ర్వహణ సక్రమంగా ఉండడం లేదన్నారు. గత సర్కారు మంజూరు చేసిన పల్లె దవాఖానాలకు శాశ్వత భవన నిర్మాణాలు జరపాల్సిన అవసరముం దన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ఎల్లవేళలా ప్రజల సంక్షేమానికి పని చేస్తున్న ప్రతీ ఒక్క రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు అధికారులు జవాబుదారిగా ఉండాల్సిన అవసరముం దన్నారు. పరిపాలనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.


మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్

కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

రాష్ట్రంలో కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసా గర్ రావు అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ప్రజా సమస్యలను పరిష్క రించడంలో విఫలమైందని విమర్శించారు. కల్లాబొల్లి కబుర్లతో కాలం వెల్లదీస్తోందని ఆరోపించారు. అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు ఉంటున్నా యని, అందువల్లనే ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధుల సలహా లు, సూచనలు పాటించడం లేదన్నారు. నిస్వార్థంగా పనిచేస్తున్న ప్రజాప్ర తినిధులకు, మాజీ ప్రజాప్రతినిధులకు ఎల్లవేళలా అధికారులు సహకారా లు అందించాలని కోరారు.

జడ్పీ చైర్‌పర్సన్ వసంత చిన్న వయస్సులోనే ఉన్నతమైన పదవిని అలంకరించి విజయ వంతంగా పదవీ కాలం పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు.

● సమస్యలపై గళమెత్తిన సభ్యులు...

జిల్లాలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు ప్రస్తావించారు. నిరుపేదలకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం ప్రకటించిన ప్పటికీ, పలువురు అర్హులైన వ్యక్తుల నుంచి ట్రాన్స్‌కో అధికారులు బిల్లులు వసూలు చేస్తున్నారని తెలిపారు. బలవంతపు బిల్లుల వసూళ్లను అరిక ట్టాలని డిమాండ్ చేశారు. రాయికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసు పత్రిలో వసతులు సక్రమంగా లేవన్నారు. పెగడపల్లి మండలంలో పల్లె దవాఖానాలకు శాశ్వత భవన నిర్మాణాలు జరగడం లేదని ప్రస్తావించారు. గ్రామ పంచాయతీలకు కొత్త భవనాల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచి పోయాని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, జడ్పీ సీఈవో రఘు వరన్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, కేడీసీసీ చైర్మన్ ఎలాల శ్రీకాంత్‌రెడ్డి, ఆయా మండలాలకు చెందిన జడ్పీటీ సీ సభ్యులు, ఎంపీపీలు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు, జిల్లా పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోరాడే నాయకులకే ప్రజల్లో గుర్తింపు

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



ప్రజా సమస్యలపై పోరాడే నాయకులకే ప్రజల్లో సరైన గుర్తింపు లభి స్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ అన్నా రు. జిల్లా ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాలో అవసరమైన అభివృద్ధి, సం క్షేమానికి కృషి చేసిన ప్రతి ఒక్కరు అభినందనీయులన్నారు. జిల్లాలో ప్రస్తుత పరిస్థితుల్లో భూగర్భ జలాలు ఎండిపోయి అన్నదాతలు అవస్థల పాలవుతున్నారని, విద్యుత్ సరఫరా సక్రమంగా సరిగా అందకపోవడంతో రైతులు అవస్థలు వర్ణనాతీతంగా మారాయన్నారు. పలు ప్రాంతాల్లో గతం లో హరిత హారం కార్యక్రమం కింద నాటిన మొక్కలు ప్రస్తుతం పెరగుతున్నాయని, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉంటాయన్న సాకుతో ట్రాన్స్‌కో సి బ్బంది నిర్దాక్షిణ్యంగా చెట్లను నరుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం విస్తృతం గా జరిగాయని తెలిపారు.

న్యూట్రీషియన్ కిట్...మందులు అందడం లేదు

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



సర్కారు ఆసుపత్రుల్లో డెలివరీ అవుతున్న మహిళలకు, పరీక్షలకు వస్తు న్న రోగులు, గర్భిణులకు అవసరమైన కేసీఆర్ కిట్, న్యూట్రిషియన్ కిట్స్, కేసీఆర్ కిట్స్ మందులు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని కో రుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ప్రభుత్వ ఆసు పత్రి ల్లోని ఫార్మసీల్లో మందుల కొరత దాదాపుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉందని సం బంధిత శాఖ అధికారులు చెపుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలి వరీల శాతం రోజురోజుకూ తగ్గుతోందన్నారు. వసతుల లేమి వల్ల ప్రైవే టు ఆసుపత్రుల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. కోరుట్ల ని యోజకవర్గంలోని నాగులపేట గ్రామంలో విచ్చలవిడిగా అక్రమ ఇసుక ర వాణా జరుగుతుందని, సంబంధిత అధికారులు దృష్టి సారించి చర్యలు తీ సుకోవాలని డిమాండ్ చేశారు. కోరుట్ల నియోజకవర్గంలోని నాగులపేట లో శిలాఫలకం ధ్వంసం సంఘటన ఇందుకు అద్దం పడుతోందని తెలి పారు. జగ్గసాగర్ పాఠశాలలో నీటి వసతిని కల్పించాలని, ఎకిన్ పూర్ పాఠశాలలో అటెండర్ నియామకం జరపాలని కోరారు. మల్లాపూర్ మో డల్ స్కూల్ సమీపంలో బ్రిడ్జి నిర్మాణం వేగవంతంగా జరపాలన్నారు. కో రుట్ల మండలానికి పంచాయతీ రాజ్ ఏఈని నియమించాలని కోరారు.

అధికారులు జవాబుదారి తనంగా ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

ప్రజా సమస్యలపై స్పందించే వ్యక్తులపై అధికారులు జవాబుదారి తనంగా వ్యవహరించాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. పదవిలో ఉన్నా...లేకున్నా ఒకే రీతిగా రాజకీయ నాయకులతో అధికారులు ఉండాలని సూచించారు. మల్యాల మండలం నూకపల్లిలో నిర్మా ణమైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలో 500 గృహాలను చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు కేటాయించాలని కోరారు.

జగిత్యాల మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీఎంఏ

నకిలీ పత్రాలు సృష్టించి వీఎల్‌టీ మంజూరుపై విచారణ

జగిత్యాల టౌన్, జూన్ 19 : జగిత్యాల మున్సిపల్ కార్యాలయాన్ని బుధ వారం రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అప్పీలేట్ కమీషన్ అధి కారి సయ్యద్ మసూద్ అలీ సందర్శించారు. ఇటీవల జగిత్యాల మున్సిపల్ పరిధిలో నకిలీ పత్రాలు సృష్టించి భూమి కబ్జాకు యత్నించిన ఐదుగురు వ్య క్తులపై జగిత్యాల పట్టణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేయగా ఇందులో రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న బడుగు ప్రసాద్‌తో పాటు ము న్సిపల్ కమిషనర్ అనీల్‌పై కేసులు నమోదయ్యాయి. ఆర్ఐని అరెస్టు చేసి రి మాండ్‌కు తరలించగా కమిషనర్ పరారీలో ఉన్నాడు. ఈ విషయంలో ఇదివ రకే ఆర్ఐని సస్పెండ్ చేశారు. ఈ అంశంపై ఆర్డీఎంఏ బుధవారం రెవెన్యూ శాఖ అధికారులతో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. వీఎల్‌టీ నెంబరు కేటాయింపునకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించి సంబంధిత రెవెన్యూ విభా గం అధికారుల నుంచి సమగ్ర వివరాలను సేకరించారు. విచారణ రిపోర్టును హైదరాబాద్‌లోని డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు తగు చర్యలు నిమిత్తం పంపిచనున్నట్లు ఆర్డీఎంఏ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఆర్డీఎంఏను మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌తో పాటు కౌన్సిలర్లు మర్యాద పూర్వకంగా కలిసి నకిలీ పత్రాలు సృష్టించి వీఎల్‌టీ మంజూరు ఇచ్చి మున్సిపల్‌కు చెడ్డపేరు తెచ్చిన ఆర్ఐతో పాటు కమిషనర్‌ను ఉద్యోగం నుండి తొలగించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జగిత్యాల టౌన్, జూన్ 19 : ఏఐసీసీ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. పీసీసీ కార్యదర్శి బండ శంకర్, పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, నాయకులు జగదీశ్వర్, గంగాధర్, రాజన్న, లక్ష్మన్, అంజన్న, శ్రీనివాస్, జీవన్, రాధాకిషన్‌రావు ఉన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

మెట్‌పల్లి, జూన్, 19 : ప్రతి నిత్యం యోగ చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటా రని యోగ గురుజీ, సైకాలజిస్ట్ డాక్టర్ రాజ రత్నాకర్ అన్నారు. ఈనెల 21న అంతర్ జా తీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధ వారం పట్టణంలోని స్విమ్మింగ్ పూల్‌లో ప లువురికి యోగ ఆసనాలు వేస్తూ పలు సూ చనలు చేశారు. ఆయన మాట్లాడుతూ రెం డు నెలల నుంచి ఉచితంగా పట్టణంలో యోగ శిక్షణ ఇచ్చామన్నారు. యోగ దినోత్స వం సందర్భంగా ఈనెల 21న గ్రామీణ ప్రజ లకు నీటిపై వేసే యోగ ఆసనాలు వేయ డం, ప్రదర్శన వంటి కార్యక్రమాలను నిర్వ హిస్తామని, కార్యక్రమంలో పాల్గొని తిలకిం చాలన్నారు.

పదోన్నతుల ప్రక్రియ అశాస్త్రీయం

సిరిసిల్ల రూరల్, జూన్ 19: ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతులు అశాస్త్రీయంగా జరుగుతున్నాయని, ఇలాంటి ప్రక్రియ గతంలో ఎప్పుడూ చూడలేదని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్‌రెడ్డి అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని పదోన్నతులు చేబట్టిన పరిస్థితిలో ఇప్పుడు పదో న్నతుల ప్రక్రియని అశాస్త్రీయ పద్ధతిలో చేపట్టడం వలన ఉపాధ్యాయ పోస్టులు పూర్తిగా భర్తీ కావడం లేదన్నారు. ఒక ఉపాధ్యాయు నికి ఒకటి కంటే ఎక్కువ పదోన్న తులకు అవకాశం ఉన్నప్పుడు అన్నింటికీ అవకాశం ఇచ్చారని, దీని ద్వారా ఒక పదోన్నతి పోస్టులో చేరినట్లైతే మిగతా పదోన్నతి పోస్టులు ఖాళీగా ఉం టున్నాయని అన్నారు. దాని ద్వారా తర్వాత సీనియారిటీలో ఉన్న ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.

రాయికల్‌లో ఘనంగా బోనాలు

రాయికల్, జూన్ 19: రాయికల్ పట్టణంలోని కుమ్మర (శాలివాహన) సంఘం ఆధ్వర్యంలో బుధవారం బోనాల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మహాలక్ష్మి, ఎల్లమ్మ, పోచమ్మ, తాతమ్మ ఆలయాల్లో మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి గంగారాం, ఉపాధ్యక్షుడు మామిడిపెల్లి మల్లయ్య, కోశాధికారి కొత్తపల్లి గంగాధర్, ప్రధాన కార్యదర్శి గంగాధరి సురేష్, సంయుక్త కార్యదర్శి తుంపేట రాజు, కార్యవర్గ సభ్యులు కొత్తపెల్లి గంగారాం, గంగాధరి రాజేష్, గంగాధరి గంగాధర్, కొడిమ్యాల మహేష్, సంఘం సభ్యులు రెడ్డి, రాజం, రాజేష్ పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండల కేంద్రంలోని తూర్పు వాడ రెడ్డి సంఘం, యాదవ సంఘం మహిళలు బుధవారం పోచమ్మ బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. రెడ్డి సంఘం, యాదవ సంఘం మహిళలు ఇంటికొక్క బోనం నెత్తిన పెట్టుకొని ఆలయానికి డప్పు చప్పుళ్లతో, యువకులు నృత్యం చేస్తు వెళ్లారు. పోచమ్మకు నైవేద్యం సమర్పించి పిల్లా పాపలను చల్లంగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం, యాదవ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

శాంతి దీక్షకు ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు

వేములవాడ టౌన్, జూన్ 19 : హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ సమీపంలో ధర్నా చౌక్ వద్ద ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యం సభ్యులు ఏర్పాటు చేసిన శాంతి దీక్షకు వేములవాడకు చెందిన ప్రైవేటు కళాశాల నిర్వాహకులు బుధవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వేములవాడ నందికమాన్ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ, పీజీ కాళాశాలలకు ప్రభుత్వం నుంచి సుమారు రూ.1800 కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు రావాల్సి ఉన్నాయన్నారు. టోకెన్లు ఇచ్చినా రెండేళ్లుగా నిధులు విడుదల చేయడం లేదన్నారు. కళాశాల నిర్వహణ ఇబ్బందికరంగా మారిందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయాచితుల జితేందర్‌రావు, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొండగట్టు ఆలయ అభివృద్ధికి కృషి

● కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్


కొండగట్టు అంజన్న సన్నిధిలో ముడుపుతో సంజయ్

మల్యాల, జూన్ 19: కొండగట్టు అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, కేంద్రం నుంచి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. బుధవారం కొండగట్టుకు వచ్చిన సంజయ్ ఆంజనేయస్వా మిని దర్శించుకున్నారు.ఎన్నికల ముందు గెలుపు కోసం కట్టిన ముడుపు విప్పి పూజలు చేశారు. అంతకు ముందు ఆలయానికి వచ్చిన సంజయ్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంబ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఈవో చంద్రశేఖర్ సత్కరించగా అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. పాత కార్యాలయం వద్ద పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడే మీడియాతో మాట్లాడుతూ కొండగట్టు అభివృద్ధికి గత పాలకులు సహకరించకపోవడంతోనే ఎలాంటి అభివృద్ధి చేయలేకపోయా మ ని పేర్కొన్నారు. కొండగట్టు, వేములవాడ దేవస్థానాల్లో భక్తులకు కనీస సౌకర్యా లకు కృషి చేయాలని, టెంపుల్ కారిడర్ చెద్దామనే ఆలోచనకు గత పాలకులు సహకరించలేదని వాళ్లు అభివృద్ధి చేయకపోగ తమను చేయనిలేదని అన్నారు. దేవాలయ అభివృద్ధికి పేరు ప్రఖ్యాతలు చూడకుండా రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామన్నారు. తెలిపారు. తాను దేశ రక్షణ కోసం, ధర్మ రక్షణ కోసం కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అనేక ప్రజా పోరాటాలు చేశామని, జైల్‌కు వెళ్లానని ప్రజలు గుర్తించి తమను భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. అంతకు ముందు బీజేపీ శ్రేణులు సంజయ్ ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య, బింగి వేణు, గాజుల మల్లేశం, బొట్ల ప్రసాద్, ఎంపీ టీసీలు కొల్లూరి గంగాధర్, సంగని రవి, సామ మహిపాల్‌రెడ్డి, జనగాం రాములు, కెల్లెటి రమేష్, గుండేటి గంగారం ఉన్నారు.

నల్లగొండ నర్సింహస్వామిని దర్శించుకున్న కేంద్ర మంత్రి

కొడిమ్యాల : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ మంత్రి పదవి చేపట్టి మొదటి సారిగా బుధవారం మండలం లోని నమిలికొండకు రాగానే మండల బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని నల్లగొండలోని ఎగువ, దిగువ ఆలయాల్లో నర్సింహ స్వామికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అంతక ముందు అర్చకులు శ్రీనివాసాచార్యులు, రజినీకుమారాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం చైర్మన్ సత్యనారాయణ రావు, ఈవో వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ కమలాకర్ శాలువా కప్పి సన్మానం చేశారు. నల్లగొండ నర్సింహస్వామి గుట్టపైకి ఉన్న ఘాట్ రోడ్డుకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు, గెస్ట్ హౌజ్ నిర్మాణానికి, లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఆలయ చైర్మన్ చెన్నాడి సత్యనారాయణరావు మంత్రికి వినతి పత్రం అందించారు. మంత్రి వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, బీజేపీ మండల అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు లింగంపెల్లి శంకర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బారీ బందోబస్తు నిర్వహించారు.


అభిమానులకు నమస్కారం చేస్తున్న మంత్రి సంజయ్‌కుమార్

మెరుగైన వైద్యం. అందని ధైన్యం


అల్లీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం

అల్లీపూర్‌లో పీహెచ్‌సీ ఏర్పాటు కోసం ఎదురుచూపులు

రాయికల్, జూన్ 19: పేరుకే మేజర్ గ్రామ పంచాయతీ. వసతులు మాత్రం మారుమూల ప్రాంతాలకన్నా అధ్వానంగా ఉన్నాయి. ఆరోగ్య ఉప కేంద్రం మాత్రమే ఉండటంతో నిత్యం మెరుగైన వైద్య సేవల కోసం రోగులు జగిత్యాల, రాయికల్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. అల్లీపూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు ఆవశ్యకతపై ప్రత్యేక కథనం.

రాయికల్ మండలంలోని సుమారు 32 గ్రామాలు ఉన్నాయి. సుమారు 65 వేల జనాభా ఉండగా, రాయికల్‌లో 30 పడకల సామాజిక ఆస్పత్రి, ఒడ్డెలింగాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. రాయికల్ మండల కేంద్రం తర్వాత అల్లీపూర్, ఇటిక్యాల మేజర్ పంచాయతీ గ్రామాలు. అల్లీపూర్ గ్రామంలో సుమారు 8500 జనాభా ఉండగా గ్రామంలో కేవలం ఆరోగ్య ఉప కేంద్రం మాత్రమే ఉండగా, ఇద్దరు ఏఎన్ఎంలు విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి రోజు ఉప కేంద్రానికి వివిధ ఆరోగ్య సమస్యలపై సుమారు 40 మంది వరకు రోగులు వస్తున్నారు. గ్రామంలో ఆయుర్వేద వైద్యశాల ఉండగా, అందులో సుమారు 30 మంది వరకు సేవలు వినియోగించుకుంటున్నారు. మాత్రలతో తగ్గే వ్యాధులకు గ్రామంలో సేవలు అందుతున్నప్పటికీ ఇతర సేవలు వినియోగానికి, గ్రామంలో అత్యవసరంగా ప్రమాదాలు సంభవించినప్పుడు, ప్రసూతి కోసం, ఇతర రోగాలు వ్యాపించినప్పుడు వైద్య సేవల కోసం 10 కి.మీ. దూరంలోని జగిత్యాల, రాయికల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోంది. రోగులకు దూరభారంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ఉప కేంద్రాన్ని ఉన్నతీకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మార్చి వైద్యుడిని నియమించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీంతో అల్లీపూర్, కిష్టంపేట, సింగరావుపేట, శ్రీరాంనగర్, కుర్మపల్లి, ఆలూరు, రాజనగర్ తదితర గ్రామాల్లోని సుమారు 20 వేల జనాభాకు ఉపయోకరంగా ఉంటుంది. గ్రామంలో ఆస్పత్రి నిర్మాణం కోసం గ్రామానికి చెందిన దాత ఎకరం భూమి సైతం పంచాయతీకి అప్పగించారు. ప్రభుత్వం స్పందించి ఆస్పత్రిని మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం..

గంగారెడ్డి, తాజా మాజీ సర్పంచ్, అల్లీపూర్


అల్లీపూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు జనాభాతో పాటు స్థలం అనుకూలంగా ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం. గ్రామంలో వైద్యశాల లేకపోవడంతో నిత్యం గ్రామస్థులు రాయికల్, జగిత్యాలకు వెళ్లాల్సి వస్తోంది. ప్రభుత్వం స్పందించి ఆస్పత్రిని మంజూరు చేస్తే పేదలకు వైద్య సేవలు అందుతాయి.

ఆస్పత్రిని మంజూరు చేయాలి

మోర విజయలక్ష్మి, ఎంపీటీసీ, అల్లీపూర్

గ్రామంలో వైద్య సేవల కోసం ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. గ్రామంలో స్థలం అందుబాటులో ఉండటంతో ఆస్పత్రి నిర్మాణానికి ఎటువంటి ఇబ్బందులు లేవు. ఆస్పత్రి మంజూరుతో సుమారు ఆరు గ్రామాల ప్రజల ఇబ్బందులు తీరుతాయి. గ్రామంలో ఆస్పత్రి లేకపోవడంతో పట్టణాలకు వెళ్లాల్సి రావడంతో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.





నీటి సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

కరీంనగర్ టౌన్, జూన్ 19: వంద ఎకరాల ఆయకట్టు ఉన్న నీటి సంఘాల కు గతంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికలు నిర్వహించగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేదని నీటి సంఘాల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బీరెడ్డి కరుణాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 1997లో టీడీపీ ప్రభుత్వం నీటి సంఘాలను ఏర్పాటు చేసి రెండేళ్లకోసారి ఎన్నికలు నిర్వహించారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలపరిమితిని మూడేళ్లకు పెంచిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చినందున నీటి సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

గోపాల్‌రావుపేటలో ఏసీపీ విచారణ

రామడగు, జూన్ 19: రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో ఏసీపీ విచారణ చేపట్టారు. ఈసందర్భంగా బుడగ జంగాల యువకులను కులం పేరుతో గౌడ కులస్తులు దూషించారని ఫిర్యాదు చేయడంతో ఏసీపీ విచారణ జరిపారు. ఆయన వెంట రామడుగు ఎస్ఐ సురేందర్, తదితరులు ఉన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు



నిందితుల అరెస్ట్ చూపుతున్న సీఐ సురేష్ బాబు

కోరుట్ల, జూన్ 19: కోరుట్ల మండలం మోహన్‌రావుపేట గ్రామానికి చెందిన కోట రాజేష్ హత్య కేసులో ఎనిమిది మంది నిదుతులను అరెస్టు చేసినట్లు కోరుట్ల సీఐ సురుష్ బాబు బుధవారం తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసు సంబదించిన వివరాలను సీఐ సురేష్ బాబు, ఎస్ఐ కిరణ్ కుమార్‌తో వెల్లిడించారు. రాజేష్ తన తమ్ముడు రాకేష్‌తో పాటు కుటంబ సభ్యులకు గ్రామంలో అస్తి తగాద ఉంది. రాజేష్ వివాదంలో ఉన్న భూమిలో కోన్ని రోజుల క్రితం బాత్ రూంలు కట్టడంతో మరింత వివాదం ముదిరింది. విషయంపై కుటుంబసభ్యులు, తమ్ముడు రాకేష్ తన మిత్రుడు లింగపల్లి నరేష్ రాజేష్‌ను ప్రశ్నించారు. దీంతో ఘర్షణ చోటుచేసుకోగా రాజేష్‌పై తమ్ముడు రాకేష్ కత్తితోదాడి చేశారు. అలాగే స్నేహితుడు లింగంపల్లి నరేష్ తండ్రి గంగారాజం, భార్య కోట మానస, అతని చిన్నమ్మలు కోట మల్లు, మంచాల లక్ష్మి, బాబాయిలు కోట గంగారాజం, మాంచాల రాజేశం దాడి చేసినట్లు గుర్తించి రాజేష్ భార్య లాస్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితులు మోహరావుపేట, మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామాల్లో ఉన్నట్లు సమాచా రం అందగా అక్కడి వెళ్లి వారిని కోరుట్ల ఎస్ఐ కిరణ్‌కుమార్ అరెస్టు చేసి కోరుట్ల పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినుట్ల సీఐ తెలిపారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని సీఐ అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

సారంగాపూర్, జూన్ 19: అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టరు యజమాని, డ్రైవర్‌పై పోలీసులు బుధవారం కేసు నమోదు చేసి ట్రాక్టరును సీజ్ చేశారు. ఎస్సై దత్తాద్రి తెలిపిన వివరాల ప్రకారం ఆరెపల్లి నుంచి జగిత్యాలకు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా సారంగాపూర్ అటవీ ప్రాంతంలో పోలీసులు పట్టుకుని ట్రాక్టరును స్టేషన్‌కు తరలించి సీజ్ చేశారు. ఆరెపల్లికి చెందిన దర్శనాల సిద్దు, పిస్క వెంకటేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



సమావుశంలో మాట్లాడుతున్న మణికంఠరెడ్డి

జమ్మికుంట రూరల్, జూన్ 19: రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కారించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాల బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు అండగా ఉండాలని అన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలు ఫీజుల దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని నీట్ పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామరావు వెంకటేష్, నాయకులు అలువాల విష్ణు, అనిల్ కుమార్, తౌకిర్ అనిల్ రెడ్డి, సాయి, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


















డంపింగ్‌యార్డు పొగతో ఇక్కట్లు

ఉక్కిరిబిక్కిరి అవుతున్న రైతులు

మెట్‌పల్లి, జూన్ 19: మెట్‌పల్లి పురపాలక సంఘం పరిధిలోని పట్టణ శివారు డంపింగ్ యార్డు నుంచి వస్తున్న పొగలతో జనం తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. పట్టణం శివారులోని గోదూరు రోడ్డులోని డంపింగ్‌యార్డుతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. డంపింగ్‌కు సమీపంలోని వ్యవసాయ పొలాలలో పనిచేసే రైతులుకు కుళ్లిపోయిన చెత్తతో దుర్వాసన వెదజల్లుతోందంటున్నారు. డంపింగ్ యార్డులో ని చెత్తకు సిబ్బంది మంట పెట్టి వెళ్లిపోతున్నా రు. దీంతో అక్కడ అప్పుడప్పుడు మంటలు ఎగిసిపడుతున్నాయి. పలుమార్లు సిబ్బందికి సూచించినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గాలి ఎక్కువగా వీస్తున్న సమయంలో ఈ దట్టమైన పొగలు ఆప్రాంతమంతా కమ్ముకొని పొలాల్లో పని చేసే రైతులు, కూలీలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. పంట పొలాలకు దగ్గర డంపింగ్ యార్డు ఏర్పాటు చేసిన దానిలో రోజు పట్టణంలో సేకరించిన చెత్తను అక్కడ వేయడం వలన పొలాల్లో పని చేసే రైతులకు దుర్వాసన వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పొలాలకు వెళ్లే రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు దర్శనిమిస్తున్నాయి. దీంతో ఏమిచేయాలో తెలియక ప్రజలు, రైతులు మురికిలోనుంచి పొలాలకు వెళ్తున్నారు. బుధవారం డంపింగ్ యార్డుకు నిప్పంటిం చడంతో రైతులు, వాహనదారులు ఉక్కిరిబిక్కిరయ్యారు. చెత్తకు నిప్పంటిస్తుండడం తో ఆ ప్రాంతమం తా దట్టమైన పొగలు నిండుకుని సమీపంలోని రైతులు, వాహనదారులు పీల్చుకోవడం వల్ల దగ్గు, ఊపిరితిత్తుల సమస్యలు వస్తున్నాయంటున్నారు. సమస్యను మున్సిపల్ అధికారుల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మంటలు ఆర్పుతామంటారే కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.


మెట్‌పల్లిలోని డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న పొగ

ఆర్థిక ఇబ్బందులతో ముగ్గురు అదృశ్యం?

● లబోదిబోమంటున్న బాధితులు

హుజూరాబాద్, జూన్ 19: హుజూరాబాద్‌లో నెలరోజుల్లో ముగ్గురు వ్యక్తులు ఆర్థిక ఇబ్బందులతో అదృశ్యం కావడంతో డబ్బులు ఇచ్చిన బాధితులు లబోదిబోమం టున్నారు. హుజూరాబాద్ పట్టణంలో గత 20ఏళ్లుగా ఓ వ్యక్తి రాజకీయంలో ఉంటూ ఫైనాన్స్, చిట్టీల వ్యాపారం నిర్వహించాడు. ఇతనిని నమ్మిన కొంత మంది చిట్టీలు వేయగా, వడ్డీ వస్తుందనే ఉద్దేశ్యంతో దాచుకున్న డబ్బులను సుమారు రూ. కోటి వరకు ఇచ్చారు. ఆ వ్యక్తి ఇటీవల భార్య పిల్లలతో కనబడకుండా పోయాడు. ఇదిలా ఉండగా, పట్టణంలోని కర్నాటకు చెందిన ఓ బేకరి యజమాని కొంత మంది దగ్గర సుమారు రూ. 20లక్షల వరకు అప్పుచేసి కుటుంబంతో పారిపోయాడు. అతని కోసం బాధితులు కర్నాటకకు కూడా వెళ్లి వచ్చినట్లు సమాచారం. అలాగే పట్టణంలోని ఓ రిటైర్డ్ ఉద్యోగి కొడుకు వ్యాపారం చేసి అప్పులు కావడంతో, తెలుసుకున్న తండ్రి నెల రోజులుగా కనబడకుండా పోవడంతో కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశా రు. పైముగ్గురు వ్యక్తులది ఆర్థిక వ్యవహారాల కారణం కావడంతో హుజూరాబాద్ పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

బీసీస్టడీ సర్కిల్‌లో గ్రూప్-2 అభ్యర్థులకు గ్రాండ్ టెస్ట్‌లు

గణేశ్‌నగర్,జూన్ 19: తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే గ్రూప్-2 పరీక్షకు హాజర య్యే అభ్యర్థులకు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్ -2 గ్రాండ్ టెస్ట్ లు నిర్వహిస్తున్నట్టు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభ్యర్థులు తమ దరఖా స్తులను ఆన్‌లైన్ ద్వారా www.tgbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్‌లో జూలై 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పరీక్షలు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్‌లో జూలై 8,9,15,16,22,23,30,31, తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి 12:30 వరకు అలాగే, మధ్యాహ్నం 1:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు టెస్టు లను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రత్యేక కార్యాచరణ

- మంథనిలో కోకోకోలా ప్లాంట్ - మినీ ఐటీ సెంటర్‌ను ఏర్పాటుకు కృషి - రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

మంథని, జూన్19: మంథని నియోకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి మంథని ప్రాంతంలో కోకోకోలా కంపెనీ ప్లాంట్‌ను ఏర్పాటు చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బా బు వెల్లడించారు. స్థానిక జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో బుధవారం నిర్వహించిన బడిబాట ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. అమెరికా పర్యటనలో కోకోకోలా కంపెనీ ప్రతినిధులను కలిసి రాష్ట్రంలో పరిశ్రమ స్థాపనకు ముందుకు రావాలని కోరాగా వారు తమ ప్లాట్‌ను మంథనిలో ఏర్పాటు చేయటానికి హామీ ఇచ్చారన్నారు. కోకోకోలా ప్లాంట్‌ను ఏర్పాటు చేయటానికి మంథని మండలంలోని అడవిసోమన్‌పల్లి, సిరిపురం తోపాటు పెద్దపల్లి జిల్లాలోని మరో రెండు ప్రాంతాలను కంపెనీ ప్రతినిధులు తమకు అనువైన స్థలం కోసం పరిశీలిస్తున్నారన్నారు. త్వరలోనే ప్లాంట్‌ను ఏర్పాటు చేయించి మంథని ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. మంథని-శివ్వారం మధ్య గోదావరినదిపై రూ. 120 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడుతామన్నారు. మరో పదిహేను రోజుల్లో సంబంధిత శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో గోదావరినదిపై బ్రిడ్జి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయిస్తామన్నారు. బ్రిడ్జి నిర్మాణంతో మంచిర్యాల-పెద్దపల్లి జిల్లా అనుసంధానంతో ప్రజలకు రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందన్నా రు. మంథనిలో ఒక చిన్న ఐటీ సంస్థ సైతం అతి త్వరలో ఏర్పాటు కాబోతుందని, తొలి విడితలో 50 మంది యువతకు నెలరోజుల లోపు ఉపాధి కల్పుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక అవసరాలు కల్పించే దిశగా ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకున్నామన్నారు. పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో రూ.30 కోట్లతో 478 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళా సాధికారత మాటలకే పరిమితం కాకుండా చేతలు కూడా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందులో భాగంగా ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, మౌలిక వసతుల కల్పన బాధ్యతలు అప్పగించామన్నారు.

మార్కెట్‌లో వచ్చే కొత్త కోర్సులు, ట్రెండ్స్ నైపుణ్యాలు విద్యార్థులకు అం దించడం కోసం ఐటీఐలను ఆధునీకరిస్తున్నామన్నారు. 65 అడ్వాన్స్ లెర్నిం గ్ కేంద్రాలను దాదాపు 2,234 కోట్ల రూపాయలతో టాటా కంపెనీ సౌజ న్యంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాటారం ఐటీఐలో ఆరు కోట్ల రూపా యలతో అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనతోపాటు ఉత్తీరణత శాతాన్ని పెంచడానికి నాణ్యమై న విద్యను ఉపాధ్యాయుల ద్వారా అందించడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె అరుణశ్రీ, ఆర్డీవో హనుమానాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమ-సురేశ్‌రెడ్డి, ఎంపీపీ కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, డీఈవో మాధవి, డీఆర్‌డీవో రవీందర్ రాథోడ్, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, పీఈటీ డాక్టర్ దొమ్మటి రవి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

మేడిపల్లి, జూన్ 19: మండలంలోని దేశపేట గ్రామానికి చెందిన కురుమళ్ల సతీష్(31) ఆర్థిక ఇబ్బందులతో బుధవా రం చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సతీష్ కొద్దిరోజుల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లాడు. అయితే అక్కడ ఉపాధి లభించకపోవడంతో ఏం చేయాలో తెలియక మనోవేదనకు గురయ్యాడు. మరోవైపు గల్ఫ్ వెళ్లేందుకు చేసిన అప్పులు పెరిగిపోయాయి. అప్పులు తీర్చే మార్గం కనిపించక తీవ్రమనస్తాపానికి గురైన సతీష్ జీవితంపై విరక్తి చెంది బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. సతీష్ భార్య ఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్యాంరాజ్ తెలిపారు.

బావిలో మహిళ మృతదేహం లభ్యం

సుల్తానాబాద్, జూన్ 19: సుల్తానాబాద్ మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో నిర్మల(38) అనే మహిళ మృతదేహం బావిలో బుధవారం లభ్యమైంది. గ్రామస్థులు తెలిపిన వివరా ల ప్రకారం.. నీరుకుళ్ల గ్రామానికి చెందిన నిర్మలకు చాలాకా లం నుంచి సంతానం కలుగలేదు. దాంతో అమె మానసికంగా అవేదన చెందుతోంది. కొన్ని రోజుల క్రితం ఆపరేషన్ కూడా జరగడంతో ఇంకా మానసికంగా కుంగిపోయింది. బుధవారం ఉదయం నుంచి తన భార్య కనిపించకుండా పోవడంతో భర్త ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అంతటా వెతికారు. ఎక్క డా ఆచూకీ లభ్యం కాలేదు. మధ్యాహ్నం ఇంటి సమీపంలోని వ్యవసాయ బావిలో నిర్మల మృతదేహం లభ్యమైంది. నిర్మల మృతిపై బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

రేపు సంగీత విభావరి

కరీంనగర్ కల్చరల్, జూన్ 19: ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భంగా నగరంలోని ఫిలింభవన్‌లో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్, సల్వాజి ఈవెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 10 జిల్లాల కళాకారుల సంగీత విభావరి ఏర్పాటు చేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సల్వాజి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగీత విద్వాంసులకు, గురువులకు సన్మానం ఉంటుందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కళాకారులు, కళాభిమానులు, కళా పోషకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పురుడు పోసిన ఆర్టీసీ సిబ్బందికి సన్మానం


ఆర్టీసీ సిబ్బందిని సన్మానిస్తున్న ఎండీ సజ్జనార్

భగత్‌నగర్, జూన్19: కరీంనగర్ బస్‌స్టేషన్‌లో మహిళకు పురుడు పోసిన ఆర్టీసీ సిబ్బందిని బుధవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆర్టీసీ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ సత్కరించారు. ఈనెల 16 ఆదివారం ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో ఒడిశా రాష్ట్రానికి చెందిన గర్భిణి కుమారికి పురిటి నొప్పులు రాగా ఆర్టీసీ సిబ్బంది బస్‌స్టేషన్‌లో పురుడు పోశారు. బస్‌స్టేషన్‌లో మహిళ ప్రసవానికి సహకరించి పురుడు పోసిన ఆర్టీసీ సిబ్బంది సైదమ్మ, రేణుక, భవాణి, లావణ్య, బస్‌స్టేషన్ ట్రాఫిక్‌మేనేజర్ రజనీకృష్ణ, స్టేషన్ మేనేజర్ నోముల అంజయ్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వి రవీందర్, జాయింట్ డైరెక్టర్ (విజిలెన్స్) అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) పివి మునిశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) ఎస్‌కృష్ణకాంత్, చీఫ్ పర్సనల్ మేనేజర్ ఉషాదేవి తదితరులు పాల్గొన్నారు.

● చిన్నారికి ఆర్టీసీ జీవితకాలపు ఉచిత బస్‌పాస్

ఈనెల 16న ఆదివారం కరీంనగర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బస్‌స్టేషన్‌లో జన్మించిన చిన్నారికి ఆర్టీసీ జీవితకాలపు ఉచిత బస్ పాస్‌ను సంస్థ ప్రకటించింది. గతంలో ఆర్టీసీ బస్సులు, బస్‌స్టేషన్‌లో పుట్టిన పిల్లలకు జీవితకాలపు ఉచిత బస్‌పాస్ ఇవ్వాలనే యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు ఆదివారం కరీంనగర్ బస్‌స్టేషన్‌లో జన్మించిన ఆడపిల్లకు బర్త్‌డే గిఫ్ట్‌గా ఉచిత బస్‌పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు సంస్థ యాజమాన్యం తెలిపింది.

జీపీఎఫ్ ఖాతాల్లోని నిధుల మాయంపై విచారణ

జగిత్యాల టౌన్, జూన్ 19 : జగిత్యాల జిల్లా వైద్య విధాన పరిషత్‌లో పనిచేసే ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లోని నిధులు మాయంపై బుధవారం నిజామాబాద్ జిల్లా బాన్సువాడ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి ఆవరణలో ఉన్న వైద్య విధాన పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజంతా విచారణ కొనసాగింది. రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యాసిన్ అనే ఉద్యోగి వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల డీఏ ఏరియర్స్, సీపీఎస్ ఏరియర్స్, వివిధ డిడెక్షన్లకు సంబంధించిన నిధులను వారి ఖాతాల్లో జమ చేయకుండా సూమారు రూ.50 లక్షలకు పైగా పక్కదారి పట్టించగా విచారణలో నిజమని తేలడంతో యాసిన్‌ను సస్పెండ్ చేశారు. దీంతో బుధవారం బాన్సువాడ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. వైద్య విదాన పరిషత్ ఖాతాకు సంబంధించి జారీ చేసిన ఓచర్లు, చెక్కులు తదితర రికార్డులను హైదరాబాద్ నుంచి వచ్చిన ఇద్దరు ఆడిటర్స్ పరిశీలించారు. యాసిన్ మూడు చెక్కులకు సంబంధించిన ఓచర్లను మాయం చేసినట్లు గుర్తించా రు. దారి మళ్లించిన నిధుల నుంచి రూ. 40 లక్షలను ఖాతాలోకి జమ చేయించారు. మిగతా నిధులు రికవరితో పాటు రెండు, మూడు సంవత్స రాల లావాదేవీలకు సంబంధించిన ఓచర్లను ఆడిటర్స్ పరిశీలిస్తున్నట్లు విచారణ అధికారి వివరించారు.

● బయట పడుతున్న రికార్డ్ అసిస్టెంట్ బాగోతం...

జగిత్యాల వైద్యవిదాన పరిషత్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధిం చి డీఏ ఏరియర్స్, సీపీఎస్ ఏరియర్స్ నిధులు పక్కదారి పట్టించిన రికార్డు అసిస్టెంట్ యాసిన్ అవినీతి బాగోతం బుధవారం మరిన్ని వెలుగులోకి వచ్చాయి. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో 11 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న బాబర్ అనే వ్యక్తిని నమ్మించి పర్సనల్ లోన్ ఇప్పిస్తానని చెప్పి ఐదు లక్షల రూపాయలు, థియేటర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శివ గంగాధర్ అనే వ్యక్తి వద్ద పర్సనల్ లోన్ ఇప్పిస్తానని 15 లక్షల రూపాయలు తీసకుని మోసాలకు గురిచేసినట్లు బాధితులు విచారణ అధికారికి ఫిర్యాదు చేశారు. యాసిన్ నుంచి డబ్బులు రికవరీ చేయించాల ని వేడుకున్నారు. ఇలా యాసిన్ బాగోతాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి.


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

వంతెన నిర్మాణం పూర్తి చేయించండి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న గ్రామస్థులు

రాయికల్, జూన్ 19: మండలంలోని మైతాపూర్-రాయికల్ గ్రామాల మధ్య నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించాలని కోరుతూ తహసీల్దార్ ఖయ్యూంకు బుధవారం మైతాపూర్ గ్రామస్థులు వినతి పత్రం సమర్పించారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ తారు రోడ్డు పనులు గానీ, విద్యుత్ పనులుగానీ పూర్తి కాలేదన్నారు. అలాగే వంతెన కింత స్లాబ్ వేసేటప్పుడు ఏర్పాటు చేసిన సిల్బును తీయకపోవడంతో గత ఏడాది వరద నీరు ప్రవహించి బ్రిడ్జి చుట్టూ మట్టి కొట్టుకుపోయిందన్నారు. పనులు ఇలాగే నత్తనడకన కొనసాగితే ఈ సంవత్సరం కూడా వంతెన నిర్మాణం పూర్తయ్యేలా లేదన్నారు. కావున వంతెన నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గోపి రాజ రెడ్డి, తలారి రాజేష్, బూస గంగమల్లయ్య, నెమిల్ల స్వామి, కర్నె లక్ష్మీనారాయణ, ఆకుల లక్ష్మీనారాయణ, బొమ్మె బాబు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

రాయికల్, జూన్ 19: ఎరువుల దుకాణ యాజమానులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి ముక్తేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని వివిధ దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధి కారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దుకాణాల్లో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసి క్రయ, విక్రయాల వివ రాలు నమోదు చేయాలన్నారు. లైసెన్స్ కాపీలను విక్రయ కేంద్రాల్లో ప్రదర్శనగా ఉంచాలన్నారు. విక్రయించే ఎరువులకు సంబంధించి ఓ ఫామ్‌లను తమ లైసెన్స్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ధరల పట్టికను ప్రతి రైతుకు కనిపించే విధంగా అమర్చాలన్నారు. ఎంఆర్‌పీ ధరలకు మించి ఎరువులను అమ్మరాదని, రైతులకు కొనుగోలు రశీదు ఫామ్ ఎం రూపకంగా ఇవ్వాలన్నారు. అలాగే ఎరువుల అమ్మకాలను ఈ-పాస్, బయో మెట్రిక్ పద్ధతిన విక్రయాలు జరపాలని అన్నారు.

మంగ్యానాయక్ తండాలో బడిబాట

రాయికల్, జూన్ 19: మండలంలోని మంగ్యానాయక్ తండాలో బుధవారం అధికారులు, ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా 10 మంది విద్యార్థులు చేరగా మూతబడిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెద్ద మనుషుల సమక్షంలో పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అనుపురం సమత, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, గ్రామ కార్యదర్శి రాకేష్, మాజీ సర్పంచ్ బండారి, ఎంపీటీసీ స్వప్న, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య రవి నాయక్, అజ్మీర భూమా నాయక్, గిరిజన శక్తి జిల్లా అధ్యక్షుడు సంతోష్ నాయక్, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య రాజు, మంగీలాల్, ఉప సర్పంచ్ మాలవత్ గంగాధర్, తిరుపతి నాయక్, కేవుళ్య, అర్జున్, బలరాం నాయక్, వంశీ, చరణ్ పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కేసులు



పెగ్గెర్లలో అవగాహన కల్పిస్తున్న విజిలెన్స్ అధికారులు

కథలాపూర్, జూన్ 19 : విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని విజిలెన్స్ రాంకుమార్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని పెగ్గెర్ల, భూషణరావుపేట గ్రామాల్లో విద్యుత్ చౌర్యం నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ విధిగా మీటర్ పెట్టుకుని విద్యుత్‌ను వినియోగించుకోవాలని సూచించారు. తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్న వాడకట్టు బోర్లకు మీటర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. దొంగచాటుగా విద్యుత్‌ను వినియోగించడం నేరమని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. కానిస్టేబుల్ గోపాల్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ జమీల్‌పాషా ఉన్నారు.

హిందూ సామ్రాజ్య స్థాపనకు కృషి చేయాలి

జిల్లా ప్రచారక్ బుర్ర లోకేష్

కోరుట్ల, జూన్ 19 : హిందు సామ్రాజ్య స్థాపనకు ప్రతి హిందు పౌరుడు కృషి చేయాలని జిల్లా ప్రచారక్ బుర్ర లోకేష్ అన్నారు. బుధవారం పట్టణంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో హిందు సామ్రాజ్య దినోత్సవం పురస్కరించుకొని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హెగ్డేవర్ జీ, శ్యాంప్రకాష్ ముఖర్జీ, శివాజీ చిత్ర పటాలకు నివాళ్లను అర్పించి భారత మాతకు ప్రత్యేక పూజలను జరిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా బూర్గ లోకేష్ మాట్లాడారు. హిందు సంస్కృతి సంప్రదాయలను కాపాడాలన్నారు. హిందు సంప్రదాయ స్థాపనకు ఛత్రపతి శివాజీ చేసిన పోరాటం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ విభాగం సభ్యులు గట్ల శివకుమార్, రాజగంగాధర్, గంగుల రాజ్ కుమార్, రాజశేఖర్, ప్రసాద్, చిట్యాల శివ, మార్యం నరేష్ పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం



గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

రాయికల్, జూన్ 19: మండలంలోని ఇటిక్యాల 4వ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అంగన్‌వాడీ బడిబాట ముగింపు కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన గర్భిణులు, బాలింతలు, 0-5 సంవత్సరాల పిల్లల తల్లులకు పోషకాహారం గురించి వివరించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పార్వతి, బుజ్జమ్మ, సువర్ణ, సుజాత, అనురాధ, ఏఎన్ఎం రజిత, ఆశా వర్కర్ వనిత, ఆయాలు రమ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారిని కలిసిన ఉద్యోగులు

జగిత్యాల టౌన్, జూన్ 19 : జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన సమియోద్దిన్ పలువురు వైద్య శాఖ అధికారులు, ఉద్యోగులతో పాటు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు, జిల్లా మెడికల్ జాక్ చైర్మన్, టీఎన్జీవో మెడికల్ ఫోరం సభ్యులు మర్యా దపూ ర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు. జ్ఞాపికలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా వైద్యాధికారుల సంఘం నాయకులు ఉన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రాయికల్, జూన్ 19: రాయికల్ పట్టణంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గాంధీ చౌక్‌లో పట్టణ కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం నిత్యం శ్రమించే ఏకైక జన నా యకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండపల్లి రవీందర్ రావు, గోపి రాజరెడ్డి, పట్టణ అధ్య క్షుడు మ్యాకల రమేష్, కొయ్యడి మహిపాల్, ఎద్దండి దివాకర్, పొన్నం శ్రీకాంత్ గౌడ్, రవి, మామిడిపల్లి రమేష్, చిన్న భూమయ్యపాల్గొన్నారు.

కథలాపూర్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం కథలాపూర్‌లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. రాహుల్ నాయకత్వంలో పార్టీ ఎంతో ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, లింగంగౌడ్, కృష్ణమాచారి, వెగ్యారపు శ్రీహరి ఉన్నారు.

పెగడపల్లి : ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను బుధవారం పెగడపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఒరుగల శ్రీనివాస్, నాయకులు చాట్ల విజయభాస్కర్, సత్తిరెడ్డి, రాజు, నంది మల్లారెడ్డి, అనీల్ గౌడ్, ప్రశాంత్ కడారి తిరుపతి, సంజీవ్, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ధర్మపురి: ధర్మపురి మండల కేంద్రంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి రాహుల్‌గాంధీ పేరట కేక్ కట్ చేసి స్కూల్ పిల్లలకు చాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, మున్సిపల్ కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, పాల్గొన్నారు.

గొల్లపల్లి: గొల్లపల్లి మండల కేంద్రంలో బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భీమ సంతోష్, చిర్ర గంగాధర్, రేవెల్లి సత్యనారాయణ గౌడ్, రాజారావు, దాసరి తిరుపతి గౌడ్, కొండ వెంకటేష్ గౌడ్, రాజురెడ్డి పాల్గొన్నారు.



ధర్మపురిలో వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



కోరుట్లలో భోజనం వితరణ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి : కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ పుట్టిన రోజు వేడుకలను కొమిరెడ్డి కరంచంద్, పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్, కొమిరెడ్డి పార్టీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కేక్‌ను నాయకులు కట్ చేశారు. వేముల శ్రీనివాస్‌రావు, పెంట ప్రణయ్, పల్లికిండ ప్రవీన్, బర్ల వంశీ, తుమ్మనపల్లి రాంప్రసాద్, మార్గం గంగాధర్ పాల్గొన్నారు.

కోరుట్ల : కాంగ్రెస్ జాతీయ నాయకుడు, ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు బుధవారం నిర్వహించారు. పట్టణంలోని జువ్వాడి భవనంలో ప్రత్యేక ఏర్పాటు చేసిన కేకును కట్టు చేసి వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు చిట్ మెల్లి రంజిత్ గుప్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించంగా పట్టణంలోని నిరుపేదలకు బోజనం అందించి వేడుకలను నిర్వహించారు.

కోరుట్ల రూరల్ : మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు. అన్ని గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేకును కట్టు చేసి వేడుకలను నిర్వహించారు. పలు గ్రామలలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మల్యాల: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను మల్యాలలోని సోనియాగుడి వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. నాయకులు ఆనందరెడ్డి, ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, లక్ష్మణాచారి, ఇమామ్, తిరుపతి, అనిల్, రామాంజనేయులు, ప్రశాంత్, వెంకటేష్, లక్ష్మన్, మల్లేశం, మారుతి పాల్గొన్నారు

కొడిమ్యాల : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట, మండలంలోని నాచుపల్లి గ్రామంలో బుధవారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెజిడెంట్ జీవన్‌రెడ్డి, పూడూర్ సింగిల్ విండో చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రసాద్, పాల్గొన్నారు.

వెల్గటూర్: రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం వెల్గటూర్‌లో అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు మేరుగు మురళి, మండల యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి రమేష్, సందీప్‌రెడ్డి, బందెల ఉదయ్, శ్రీకాంత్‌రావు, తిరుపతి, నర్సయ్య పాల్గొన్నారు.

మల్లాపూర్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కొమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీసీ సెల్ జనరల్ సెక్రటరీ బోయిని హన్మండ్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. నాయకులు వంగ అశోక్‌యాదవ్, నరేష్, శ్రీనివాస్, వినోద్, పాల్గొన్నారు.



మెట్‌పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



రాయికల్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మల్యాలలో కేకు కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

విద్యార్థులకు న్యాయం చేయాలి

ధర్మపురి, జూన్ 19: ధర్మపురి మండలంలో విద్యార్థులకు సరైన న్యాయం చేయాలని కోరుతూ బుధవారం బీజేవైఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కృష్ణచైతన్యకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పట్టణ బీజేవైఎం అధ్యక్షులు గాజు భాస్కర్ మాట్లాడుతూ మండల, పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తూ స్కూల్ యూనిఫామ్, షూస్, నోట్ బుక్స్ లాంటివి అధిక ధరకు విక్రయిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ ఏరియాలో స్కూల్‌లో ఇలాంటి విక్రయాలు జరపరాదని జీవో ఏ విధంగా అయితే జీవో తీసుకువచ్చారో ఈ ప్రాంతంలో కూడ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి జీవో వర్తింపజేయాలని తెలిపారు. విద్యార్థులపై భారం పడకుండా సరైన న్యాయం చేయాలని కోరారు. లేనియెడల విద్యార్థులతో కలిసి ఉద్యమం చేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. వినతి పత్రాన్ని అందించిన వారిలో బీజేవైఎం ధర్మపురి పట్టణ శాఖ అధ్యక్షులు గాజు భాస్కర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు బెజ్జారపు లవణ్, అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, జిల్లా ఓబీసీ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శంకర్, పల్లెర్ల సురేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమన్‌దాసు సత్యనారాయణ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న బీజేవైఎం నాయకులు

విద్యార్థి చదువు కోసం భరోసా

ధర్మపురి, జూన్ 19: ధర్మపురి పట్టణానికి చెందిన అయ్యోరి అమూల్య చదువు కోసం బుధవారం స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ గొల్లపల్లి గణేష్ భరోసా ఇచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన అమూల్యకు పాలిటెక్నిక్ కోర్సులో సీటు వచ్చింది. చదువు కోసం సంవత్సరానికి రూ 15 వేలు ఖర్చులు భరించే స్థితిలో తన కుటుంబం లేకపోవడంతో ఆ విద్యార్థి పరిస్థితిని గణేష్ ధర్మపురి వాస్తవ్యుడైన సారంగుల అమర్‌నాథ్ దృష్టికి తీసుక వెళ్లారు. ఆ విద్యార్థి చదువుకు అయ్యే ఖర్చులు తన స్వచ్ఛంద సంస్థ వికసిత్ భారత్ 2047 ఫౌండేషన్ ద్వారా చెల్లించడానికి ముందుకు వచ్చారు. ఇందు కోసం మొదటి సంవత్సరం ఖర్చులు రూ 15 వేలు ఈ రోజు అమూల్యకు అందించారు. ఈ కార్యక్రమంలో దాత సారంగుల అమర్‌నాథ్, ఉపాధ్యాయులు వెంకటరమణ, శ్రీనివాస్, గణేష్ పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ

ధర్మపురి, జూన్ 19: మండలంలోని జైనా జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు బుధవారం ఎంపీటీసీ కుంట రజిత-సుధాకర్ ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రహరి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ ప్రవళిక, అల్లె రమేష్ పాల్గొన్నారు

స్కూల్ బ్యాగుల పంపిణీ

రాయికల్, జూన్ 19: మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 11 మంది విద్యార్థులకు బుధవారం మెక్కొండ రాంరెడ్డి స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాగులు అందించిన రాంరెడ్డిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయికృష్ణ, కిషోర్, కవిత, శృతి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ నల్లాల శేఖర్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ

మేడిపల్లి, జూన్ 19: మండల పరిషత్ ఆవరణలో ఉపాధిహామీ పథకం 14వ సామాజిక తనిఖీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ. 7,44,31,805 పనులకు సంబంధించి తనిఖీలు ప్రజల ముందు చదివి వినిపించారు. వివిధ పనులలో వివిధ కారణంగా లక్షా 70 వేల రూపాయలు రికవరీ విధించారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ పీడీ మదన్మోహన్, డీవీవో చిన్నయ్య, ఎంపీడీవో చిరంజీవి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

భీమారం, జూన్ 19: మండలంలోని ఈదుల లింగంపేట పాఠశాలలో 2006-07లో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళ నం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పాఠశాల రోజుల్లో గడిపిన క్షణాలను గుర్తు చేసుకున్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

ఎల్లారెడ్డిపేట, జూన్ 19: గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని సెస్ డైరెక్టర్ కృష్ణహరి అన్నారు.

ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణహరి మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యమన్నారు. గ్రామాల్లోని సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామన్నారు. వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ ఏఈ పృథ్వీధర్, నాయకులు శేఖర్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగు మాత్రల పంపిణీపై అవగాహన సదస్సు

పెగడపల్లి, జూన్ 19 : జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పంపిణీ చేయనున్న నులి పురుగు నివారణ మాత్రల పంపిణీపై పెగడపల్లిలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు వైద్యాధికారి నరేష్ బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడేండ్ల లోపు పిల్లలకు అర మాత్రను పౌడర్ రూపంలో తా గించాలని, 3 నుండి 19 ఏండ్ల లోపు వారందరికి ఒక్కో మాత్ర వేయాలని సూచించారు. అవగాహనా సదస్సులో డాక్టర్ రమ, సీహెచ్‌వో మహేందర్ రెడ్డి, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, జయశీల పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

ఇల్లంతకుంట, జూన్ 19 : ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ అన్నారు. మండలంలోని వంతడుపుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో రుచికరమైన మధ్యాహ్న భోజనంతో పాటు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జలేందర్‌రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి, అరుణ, స్వప్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, జూన్ 19: నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. దేవదాయశాఖ సహకారంతో పోలీస్‌లు పట్టణంలో 45 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ప్రభుత్వ విప్ బుధవారం సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రం కావడంతో నిత్యం వేల సంఖ్యలో భక్తులు వేములవాడకు తరలివస్తుంటారని, సీసీ కెమెరాలతో నేరాలను ఛేదించడం సులభంగా మారుతుందని అన్నారు. శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటాయో అక్కడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజల రక్షణ, భద్రతపై పోలీసులు ఎల్లవేళలా పని చేస్తారన్నారు. ప్రజలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించడానికి పోలీసు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లా పోలీస్ శాఖ శాంతి భద్రతల పర్యవేక్షణతోపాటు సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించే యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లా పోలీస్ శాఖ డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడానికి వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుతోపాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. వేములవాడ పట్టణంలోని ప్రతీ కాలనీలో ప్రజలు, వ్యాపార స్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, వార్డులతోపాటు ఇళ్ల ముందర సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాలను తగ్గించవచ్చని ఎస్పీ అఖిల్‌మహాజన్ అన్నారు. ఇంటి ముందు సీసీ కెమెరాలు ఉంటే దొంగలు భయపడుతారన్నారు. ప్రతీ ఇంటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వంద మంది చేసే పనిని సీసీ కెమెరా ఒక్కటి నిర్వహిస్తుందన్నారు.

టెండర్లు పిలిచారు...పనులు మరిచారు

- ఏడాది దాటుతున్నా ముందుకు రాని కాంట్రాక్టర్లు
- అధ్వానంగా మారిన రోడ్లతో అవస్థలు
- వర్షాకాలంలో మరిన్ని ఇక్కట్లు

కథలాపూర్, జూన్ 19 : గత సర్కారు హయాంలో రోడ్ల మరమ్మతులకు సంబంధించి టెండర్లు పిలిచినప్పటికీ కాంట్రాక్టర్లు పనులు చేపట్టడంలో ఆలక్ష్యం ప్రదర్శిస్తున్నారు. అధ్వానంగా మారిన రోడ్లను మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో అప్పటి ప్రభుత్వం కోట్లాది రూపాయలు మంజూరు చేసింది. రోడ్ల మరమ్మతుల కుగాను టెండర్లు పిలవగా పలువురు కాంట్రాక్టర్లు పనులు దక్కించుకున్నారు. అగ్రిమెంట్లు సైతం చేసుకున్నారని తెలిసింది.

● తారు లేచి తీరని అవస్థలు

మండలంలోని తక్కళ్లపల్లి నుంచి బొమ్మెన మీదుగా దూలూరుగా దాకా సుమారు ఆరు కిలోమీటర్ల దాకా ఉన్న తారు రోడ్లు లేచి పోయి మరీ అధ్వానస్థితికి చేరుకుంది. మోకాలి లోతు గుంతలు ఏర్పడి వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో స్థానిక ప్రజాప్రతినిధుల విన్నపం మేరకు అప్పటి సర్కారు రోడ్లు భవనాల శాఖ అధికారుల అంచనా మేరకు రు. 2.56 కోట్లు మంజూరు చేసింది.

టెండర్ల ప్రక్రియ కూడా ఏడాది కిందటే పూర్తి చేయగా కాం ట్రాక్టర్ పనులు చేసేందుకు అంగీకారం కుదుర్చుకున్నారని తెలుస్తోంది. అయితే నేటికీ పనులు ప్రారంభించక పోవడం వల్ల పూర్తిగా దెబ్బతిన్న రోడ్డుపైనే నడిచి వెళ్లాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టినేక్రమంలో కాంట్రాక్టర్లతో పనులు పూర్తి చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా దూలూరు నుంచి పోసానిపేటకు గతంలో రు. 3 కోట్లు మంజూరు కాగా నేటికీ టెండర్లు పిలవలేదు. దీంతో నిధులు మురిగి పోతున్నాయని వెంటనే ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని టెండర్లు పిలిచేలా చూడాలని విన్నవిస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం ఆరంభమ వుతున్న నేపథ్యంలో ఈ రోడ్లపై నడవాలంటేనే బెంబేలెత్తిపోయే పరిస్థితి దాపురించింది.



దూలూరు - బొమ్మెన గ్రామాల మధ్య లేచిపోయిన తారు